# 273

"ఆర్భాటముతో దేవుని బూరతోను.......ప్రభువు దిగివచ్చును"

1 థెస్స 4:16

1. అంత్య దినమందు దూత బూర నూదుచుండగా
నిత్య వాసరంబు తెల్లవారగా
రక్షణందు కొన్నవారి పేర్లు పిల్చుచుండగా
నేను కూడ చేరియుందు నచ్చటన్

పల్లవి: నేను కూడ - చేరియుందున్
నేను కూడ - చేరియుందున్
నేను కూడ - చేరియుందున్
నేను కూడ - చేరియుందు నచ్చటన్

2. క్రీస్తునందు మృతులైనవారు లేచి క్రీస్తుతో
పాలుపొందునట్టి యుదయంబునన్
భక్తులారా కూడిరండి యంచు బిల్చుచుండగా
నేను కూడ చేరియుందు నచ్చటన్ ॥నేను॥

3. కాన యేసు సేవ ప్రత్యహంబు చేయుచుండి నే
క్రీస్తునద్భుతంపు ప్రేమ చాటుచున్
కృపనొందు వారి పేర్లు యేసు పిల్చుచుండగా
నేను కూడ చేరియుందునచ్చటన్ ॥నేను॥